క్లుప్తంగా

ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

రాజుపాళెం : త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్‌ఐ తులసీ నాగప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు డీఎస్పీ సూచనల మేరకు మండలంలోని టంగుటూరు, వాసుదేవాపురం, ఉప్పలపాడు గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో శనివారం ఎస్‌ఐ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల్లో ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ సుబ్బారెడ్డి, పోలీసులు ఉదయ్, చంద్రా నాయక్, కేంద్ర భద్రతా దళాల సిబ్బంది పాల్గొన్నారు.

29న భూముల వేలం

రాజుపాళెం : మండలంలోని పగిడాల గ్రామంలో చెన్నకేశవ, ఈశ్వర, ఆంజనేయస్వామి ఆలయాలకు సంబంధించిన భూములను 29న సోమవారం వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ రామచంద్రాచార్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ భూములకు ప్రొద్దుటూరులోని నారాయణ రంగయ్యగారి సత్రంలో సోమవారం ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహిస్తామని, ఆసక్తి గల రైతులు రూ.10వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు. దేవస్థానానికి ఏవిధంగా బాకీలు, లావాదేవీలు ఉన్న వారు ఈ వేలంపాటలో పాల్గొనవద్దని సూచించారు. మొత్తం 68.22 ఎకరాలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా పశు వైద్య దినోత్సవం

జమ్మలమడుగు : ప్రపంచ పశు వైద్య దినోత్సవం సందర్భంగా పశువైద్య డాక్టర్లు రక్తదానం చేశారు. శనివారం స్థానిక పశువైద్య కార్యాలయంలో ఏడీ డాక్టర్ ఆర్.శ్రీధర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువైద్యులుగా మూగ జీవాలకు సేవలు చేయడం అదృష్టంగా భావించాలని సూచించారు. రైతులకు తమ వంతు బాధ్యతగా సాయం చేస్తున్నామని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జాన్ సుధాకర్, దస్తగిరమ్మ, రాఘవేంద్ర, హరివింద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ఎర్రగుంట్ల : సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ సౌజన్యలక్ష్మి అన్నారు. శనివారం ఎర్రగుంట్ల పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి నుంచి భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామక్రిష్ణయ్యతోపాటు మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

• మేనిఫెస్టివల్



వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. సంక్షేమం కొనసాగుతుందని సీఎం జగన్ చెప్పడంతో అన్ని వర్గాల్లోనూ ఆనందం ఉప్పొంగింది. ఇక అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, పెన్షన్ల పెంపుపై ఆయా వర్గాలు సంతోషం వ్యక్తం చేశాయి. ఈ ఐదేళ్లలో సీఎంగా వైఎస్ జగన్ చెప్పినవన్నీ చేశాడని.. ఇప్పుడు కూడా చెప్పింది చేస్తాడని అంటున్నారు.


పేదలకు అనుకూలం



జగన్ ప్రకటించిన మేనిఫెస్టో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉంది. గత ఐదేళ్ల అమలు చేసిన సంక్షేమ పథకాలను రెట్టింపు చేశారు. చెప్పిన హామీలను అమలు చేస్తారనే నమ్మకం జగన్‌పై ఉంది. చంద్రబాబు 600 హామీలు ఇచ్చి గతంలో అమలు చేయలేదని, ఎవరిని అడిగినా చెబుతారు.

– నాగదాసరి చెంద్రాయుడు, ప్రొద్దుటూరు

జగన్‌పై నమ్మకం ఉంది



జగనన్న చెప్పాడంటే .. చేస్తాడు అంతే... మాట ఇచ్చిన ప్రకారం తప్పకుండా నేరవేర్చుతాడని నమ్మకం ఉంది. అర్హత ఉన్న వారందరికీ పథకాలు ఇస్తున్నారు. అది కూడా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే నగదు జమ చేయడం ఎక్కడా అవినీతికి అవకాశం లేకుండా పోయింది. ప్రస్తుతం విడుదల చేసిన మేనిఫెస్టో వంద శాతం అమలు చేస్తారనే నమ్మకంది ఉంది. – రమణయ్య, వెలవలి గ్రామం, రాజుపాళెం మండలం

ప్రొద్దుటూరు.. ప్రగతి జోరు



మున్సిపల్ గాంధీ పార్కు



మైదుకూరు రోడ్డులోని స్మార్ట్ స్ట్రీట్‌లో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్

- సిమెంటు రోడ్లు, కాలువల నిర్మాణం
- సెంట్రల్ లైటింగ్, డివైడర్ల ఏర్పాటు
- పార్కుల ఆధునికీకరణతో ప్రజలకు ఆహ్లాదం

ప్రొద్దుటూరు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రొద్దుటూరులో అడుగడుగునా అభివృద్ధి చెందింది. పట్టణం అన్ని విధాలా ప్రగతి పథంలో దూసుకెళ్తోంది. మున్సిపాలిటీలో 41 వార్డులు ఉండగా.. అన్ని వార్డుల్లో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలను నూతనంగా నిర్మించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపు రూ.120 కోట్లతో వీటిని నిర్మించారు. ఆర్ట్స్ కళాశాల నాలుగు రోడ్ల కూడలిని 100 అడుగులకుపైగా విస్తరించడంతోపాటు పుట్ట సందు వీధి రోడ్డును వెడల్పు చేశారు. దీంతో ప్రజలకు ఎంతో సౌకర్యం ఏర్పడింది. జిల్లా ప్రభుత్వాస్పత్రి రోడ్డును విస్తరించి డివైడర్లను ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ అమర్చారు. మైదుకూరు రోడ్డును స్మార్ట్ స్ట్రీట్ పథకంలో భాగంగా విస్తరించి, డివైడర్లను ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. పట్టణానికి ఈ రోడ్డు కళగా మారింది. పట్టణంలోని ప్రధాన రోడ్లలో డివైడర్లు ఏర్పాటు చేసి విద్యుత్ స్తంభాలకు ఎల్‌ఈడీ లైట్లను ఏర్పాటు చేశారు. ప్రధానమైన బీజీఆర్ వీధిలో రూ.40 లక్షలతో నూతనంగా రోడ్డు, డ్రైనేజీ కాలువలను నిర్మించడంతో ఈ ప్రాంతం కళగా మారింది. వైఎంఆర్ కాలనీ పాత ముఖద్వారాన్ని తొలగించి కొత్తది నిర్మించారు. పాణ్యం యర్రమునిరెడ్డి కుటుంబీకులచే రూ.40 లక్షల నిధులు వెచ్చించి ఏర్పాటు చేసిన ఈ ముఖద్వారం అందంగా ఉంది. ఎంట్రన్స్‌లోనే డివైడర్లను ఏర్పాటు చేయడం వాహనదారులకు సులువుగా ఉంది.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల తొలగింపు

ప్రధాన వీధుల్లో రోడ్లకు అడ్డంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల తొలగింపుతో వాహనాల రాకపోకలకు సులువు అయింది. సుధా థియేటర్ ఎదురుగా, హోమస్ పేట ఎంట్రన్స్‌లో పూర్వం నుంచి ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను, పద్మశాలీయ కల్యాణ మండపం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించారు. దీంతో వీధులు విశాలంగా మారి వాహనాల రాకపోకలకు అనువుగా ఉన్నాయి. పుట్టపర్తి సర్కిల్‌లో మార్కెట్ పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించారు.

పార్కుల సుందరీకరణ

పట్టణ ప్రజల ఆహ్లాదం కోసం మున్సిపాలిటీ పరిధిలో ప్రధానంగా ఉన్న రెండు పార్కులను ఆధునికీకరించారు. దాదాపు రూ.4.5 కోట్లు వెచ్చించి మున్సిపల్ గాంధీ పార్కుతోపాటు టూటౌన్ బైపాస్‌లో ఉన్న పార్కును అభివృద్ధి చేశారు. గాంధీ పార్కులో వాకింగ్ ట్రాక్, పిల్లలకు ఆడుకునే వస్తువులు, వృద్ధులు ప్రశాంతంగా కూర్చునేందుకు పచ్చికబయలు నిర్మించారు. రోజూ వేలాది మంది



బీజీఆర్ వీధిలో నిర్మించిన సిమెంటు రోడ్డు

పార్కులను సందర్శిస్తున్నారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు పార్కుల్లో ఉచిత ప్రవేశం కల్పించారు. గాంధీ పార్కులో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహం ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచింది. పుట్టపర్తి సర్కిల్‌లో 100 అడుగుల ఎత్తులో ప్రత్యేకంగా జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేశారు.

మున్సిపల్ ఆధ్వర్యంలో పెట్రోలు బంకు

త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కన వృథాగా ఉన్న మున్సిపాలిటీ స్థలంలో పెట్రోలు బంకు ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దీనిని నిర్వహిస్తున్నారు. ప్రతినెల లక్షల రూపాయల ఆదాయం మున్సిపాలిటీకి పెట్రోలు బంకు ద్వారా లభిస్తోంది. అలాగే వైఎంఆర్ కాలనీ ఎంట్రన్స్ వద్ద ఉన్న మున్సిపల్ స్థలంలో సిరిపురి కాంప్లెక్స్ నిర్మించారు. ఈ కాంప్లెక్స్ నిర్మాణం వైఎంఆర్ కాలనీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

జగన్ మళ్లీ సీఎం అయితేనే పేదలకు భవిష్యత్తు



జమ్మలమడుగు : వృద్ధురాలిని పలకరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



కొండాపురం : ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జమ్మలమడుగు : రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితేనే పేద, మధ్య తరగతి ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం పట్టణంలోని 11వ వార్డులో లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై ప్రతి ఇంటి వద్దకు వెళ్లి తాము చేసిన సంక్షేమ పథకాలు, భవిష్యత్తులో జరుగబోయే మంచి గురించి వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, వార్డు కౌన్సిలర్ పోచిరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈశ్వరరెడ్డి, హృషి కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

99 శాతం హామీలు అమలు

జమ్మలమడుగు రూరల్ (మైలవరం): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారని మైలవరం మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి, మాజీ ఎంపీపీ పొన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. శనివారం మైలవరం మండల పరిధిలోని వద్దిరాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లను కడప ఎంపీగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డిలకు «ఫ్యాన్» గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బడిగించల చంద్రమౌళి, జెడ్పీటీసీ మహాలక్ష్మి, సర్పంచ్‌లు జయశ్రీ, జగదీశ్వర్‌రెడ్డి, పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి తనయుడు వెంకట శివారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగించల చంద్రమౌళి, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, రామాంజనేయ యాదవ్, విష్ణు, మండల కన్వీనర్ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

కొండాపురం : గ్రామ సచివాలయ వ్యవస్థతో ఇంటి వద్దకే పాలన అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింత రాజారెడ్డి, ఉప మండలాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, శేఖర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కోనవారిపల్లె, బురుజుపల్లె, రేగడిపల్లె గ్రామాల్లో వారు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, యూత్ కన్వీనర్ లక్ష్మీకాంత్‌రెడ్డి స్థానిక నాయకులు సి.రవీంద్రనాథ్‌రెడ్డి, డీలర్ అశ్వర్థరెడ్డి, ఆటో పుల్లారెడ్డి, సర్పంచ్ శ్రీనాథరెడ్డి, కుమ్మెత విశ్వనాథరెడ్డి, డీలర్ రామశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మైలవరం మండలం వద్దిరాలలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

దేనేపల్లెలో..

ముద్దనూరు : మండలంలోని దేనేపల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేశారు. ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులుగా పోటీలో వున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రఘురామిరెడ్డి, శివారెడ్డి, కుళ్ళాయిరెడ్డి, రవిరెడ్డి, పాల శ్రీనివాసులు, ఓబయ్య, చంటి తదదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ తరఫున మహిళా నేతల ప్రచారం



ప్రొద్దుటూరు : ఎన్నికల ప్రచారంలో దివ్యారెడ్డి, మహిళా నేతలు, నాయకులు



ఎర్రగుంట్ల : 11వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 36, 41, 19వ వార్డుల్లో శనివారం మహిళా నేతలు ప్రచారం నిర్వహించారు. పులివెందులకు చెందిన దివ్యారెడ్డి, తేజారెడ్డి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, పద్మశాలి కార్పొరేషన్ జింకా విజయలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, మాజీ కౌన్సిలర్ పాతకోట కృష్ణవేణి ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. జగనన్న సంక్షేమ పథకాలను అందుకున్న ప్రజలు మరో మారు ఆయనను దీవించేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ప్రచారంలో కౌన్సిలర్లు అలవలపాటి అరుణాదేవి, రావులకొల్లు అరుణ, గంజికుంట రామసుబ్బమ్మ, గరిశపాటి లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, మడక రాము, రాయపురెడ్డి, పల్లా సురేష్, కోఆప్షన్ సభ్యుడు మల్లికార్జున ప్రసాద్, గంజికుంట ఆంజనేయులు, బండారు సూరి, 19వ వార్డు చాను, వైఎస్సార్‌సీపీ నాయకుడు చాంద్ బాషా, మాజీ కౌన్సిలర్ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

26వ వార్డులో రాచమల్లు కుమార్తె..

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పెద్ద కుమార్తె పల్లవి మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా ప్రజలందరిని పలుకరిస్తూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో వార్డు ఇన్‌చార్జి పాలగిరి ఖాజా, ప్రొద్దుటూరు కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, కొండా ధనలక్ష్మి, గుమ్మళ్ల పద్మావతి, లక్ష్మి, శౌరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు : ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎమ్మెల్యే రాచమల్లు కుమార్తె పల్లవి

ఎర్రగుంట్లలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి..

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలోని 11వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన ప్రగతి పథంలో సాగిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలు అభ్యున్నతి చెందారని పేర్కొన్నారు. ఈ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పెన్నార్‌రషీద్, యూసోబ్‌లతోపాటు ఆ వార్డుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పు చేసిన వారిలో మార్పు రావాలి

జమ్మలమడుగు రూరల్ : తప్పు చేసి జైలు జీవితం గడిపిన వారు.. తిరిగి వెళ్లిన తరువాత మార్పు తెచ్చుకొని జీవించాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.భార్గవి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సబ్‌జైలును జడ్జి ఆకస్మిక తనిఖీ చేసి, ఖైదీల సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలతో గొడవలు పడి కేసులు పెట్టుకొని జైలుకు వెళ్లడం వల్ల వారి జీవితాలు తీవ్ర ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని తెలిపారు. కావున సమాజంలో ప్రశాంతంగా జీవించాలని సూచించారు. జూన్ 29వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైలు సూపరింటెండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, న్యాయవాది సుబ్బారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సబ్‌జైలు తనిఖీ కార్యక్రమంలో జడ్జి భార్గవి

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన



ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు



కుంకుమార్చన చేస్తున్న మహిళలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రామేశ్వరంలోని శ్రీ ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. వేకువజామున సైకతలింగానికి, రాజరాజేశ్వరి అమ్మవారికి, చండీమాతకు, ఆది శంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీచక్రానికి విశేష పూజాకార్యక్రమాలను నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. గంగారాజరాజేశ్వరి సమేత ముక్తిరామలింగేశ్వరస్వామికి భక్తులు సామూహికంగా కుంకుమార్చన చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పురవీధుల్లో శివనామస్మరణల మధ్య పెద్దశేష వాహనంపై ఊరేగించారు.

‘వరద’ కాలువను తలుచుకుంటే వణుకే

- మళ్లీ చర్చల్లోకి వచ్చిన కాలువ
- గతంలో ప్రభుత్వాల అండ ఉన్నా ఆగిన పనులు

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని రాజుపాళెం మండలంతోపాటు ప్రొద్దుటూరు మండలంలోని ఒకటి, రెండు గ్రామాల్లో వరద కాలువను తలుచుకుంటేనే రైతులు ఆందోళన చెందే పరిస్థితి నెలకొంది. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చినప్పుడు తిరిగి వరద కాలువను పూర్తి చేస్తామని టీడీపీ అభ్యర్థి వరదరాజులరెడ్డి చెప్పడంతో ఈ అంశం మళ్లీ వెలుగులోకి వచ్చింది.

అసలు కథ ఇది

పెన్నానది పరీవాహక ప్రాంతంలో ఉన్న ప్రొద్దుటూరు పట్టణానికి గతంలో ప్రతి వేసవిలో నీటి ఎద్దడి తలెత్తేది. స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ ప్రొద్దుటూరు పట్టణానికి నీటి సమస్య ఉందని కలెక్టర్‌కు లేఖ రాసి మైలవరం డ్యాం నుంచి ప్రతి ఏడాది నీరు విడిపించుకునేవారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 2006లో కుందూ–పెన్నా వరద కాలువ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. సుమారు రూ.72 కోట్ల నిధులు మంజూరు చేశారు. అంతకుముందుగా అవుకు రిజర్వాయర్ నుంచి పైపులైన్, బ్రహ్మంసాగర్ నుంచి పైపులైన్, కుందూ–పెన్నా వరద కాలువ నిర్మాణంపై సర్వే చేసి చివరకు కుందూ–పెన్నా వరద కాలువ పథకానికే ఆమోద ముద్ర వేశారు.

వరదల సమయంలో వచ్చే నీటి కోసం..

పెద్దముడియం మండల పరిధిలోని నాగరాజుపల్లె తదితర గ్రామాల్లో గతంలో కుందూ నది వరదల ప్రభావం కారణంగా పలు లోతట్టు గ్రామాలు ముంపునకు గురయ్యేవి. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రత్యామ్నాయంగా ఉంటుందని కుందూ–పెన్నా వరద కాలువకు రూపకల్పన చేశారు. వరదల సమయంలో వచ్చే వర్షపు నీటిని ప్రొద్దుటూరు పెన్నానదికి తీసుకొస్తే పెన్నానదిలో భూగర్భ జలాలు పెరిగి నీటి సమస్య పరిష్కారమవుతుందని అంచనా వేశారు. ఇందుకోసం పెద్దముడియం మండలం నాగరాజుపల్లె ప్రాంతం నుంచి ప్రొద్దుటూరు పెన్నానదికి కాలువను తవ్వేందుకు టెండర్లు పూర్తి కావడం, పనులు మొదలు పెట్టడం జరిగింది. అయితే అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న నంద్యాల వరదరాజులరెడ్డి స్వయంగా ఈ కాంట్రాక్టు పనులు చేసి లబ్ధి పొందాలనుకున్నారు. ఆయన కుమారుడు కొండారెడ్డి ఈ పనులను ప్రారంభించారు.

అలైన్‌మెంట్ మార్పు వల్లే ఆటంకం

అప్పట్లో అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న వరదరాజులరెడ్డి స్వయంగా ఈ కాంట్రాక్టు పనులు చేపట్టడంతోపాటు కాలువ అలైన్‌మెంట్‌కు సంబంధించి ఉద్దేశ పూర్వకంగా మార్పులు చేశారని పలు గ్రామాల రైతులు ఆందోళన చేశారు. పర్లపాడు, చిన్నశెట్టిపల్లె, కొత్తపేట, అర్కటవేముల తదితర గ్రామాల రైతులు ఈ సమస్యపై హైకోర్టును ఆశ్రయించారు. గ్రామాల్లో తాము ప్రత్యర్థి పార్టీకి చెందిన వారం కావడంతోనే ఈ సమస్య ఏర్పడిందని వారు ఎన్నో సందర్భాల్లో ప్రకటించారు. ఈ కారణంగా కుందూ–పెన్నా కాలువ నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. పనులకు సంబంధించి చేసిన వరకు వరదరాజులరెడ్డి తన పలుకుబడితో బిల్లులు చేయించుకున్నారు. అసంపూర్తిగా ఉన్న కాలువ కారణంగా గ్రామాల్లో పొలాలకు వెళ్లాలంటే నేటికీ రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువ విస్తీర్ణంలో కాలువను తవ్వడంతో గ్రామాల రైతులు పొలాలకు వెళ్లడానికి చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కాంట్రాక్టర్ ఈ కాలువ నిర్మాణానికి సంబంధించి కేవలం మట్టి పనులు మాత్రమే చేశారు. కాంక్రీట్ పనులు ప్రారంభించలేదు. ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ ప్రాంతంలో ఈ కాలువను తవ్వడం వల్ల వేల టిప్పర్ల ఇసుక తవ్వకాలు బయట పడ్డాయి. ఈ ఇసుకను అమ్ముకుని కాంట్రాక్టర్ లబ్ధి పొందాడనే ఆరోపణలు ఉన్నాయి. పైగా చిన్నశెట్టిపల్లె, పర్లపాడు గ్రామాల పరిధిలో వర్షపు నీరు కాలువలోకి వచ్చేందుకు ఇన్‌లెట్ నిర్మించకపోవడంతో ఎకరాల కొద్ది భూములను బీళ్లుగా పెట్టుకోవల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2009లో మల్లెల లింగారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక పలు మార్లు రైతులతో కలసి ఈ సమస్యపై పోరాటం చేశారు. సమావేశాలు నిర్వహించారు.



మధ్యలోనే ఆగిపోయిన కుందూ–పెన్నా వరద కాలువ నిర్మాణం

నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే రాచమల్లు

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సుమారు రూ.150 కోట్లతో అమృత్ నీటి పథకాన్ని పూర్తి చేసి ప్రొద్దుటూరు పట్టణ ప్రజల తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు. గత ఏడాది జూలై 20వ తేదీన రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత ఈ పథకాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం వేసవిలో చాలా పట్టణాల్లో, గ్రామాల్లో నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో ఈ సమస్య లేకపోవడం శుభపరిణామం.

సీమకు కూడలి.. అభివృద్ధిలో భళీ

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మైదుకూరుకు మహర్దశ పట్టుకుంది. పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఒక్కమాటలో చెప్పాలంటే నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతోంది. గత టీడీపీ ప్రభుత్వంలో ఆర్భాటంగా ప్రారంభించిన అనేక పనులను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. నాడు– నేడు పథకం ద్వారా ప్రభుత్వ బడులు, ప్రభుత్వాసుపత్రులు కార్పొరేట్‌కు దీటుగా నిలిచాయి. మహాత్ముడి కలలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంసాకారం చేస్తూ ప్రజల చెంతకు పాలనను తెచ్చింది. మండలంలో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేసి అందరి చేత శభాష్ అనిపించుకుంటోంది.

మైదుకూరు : మైదుకూరు మండలంలో గుంతలమయమైన గ్రామీణ రోడ్లు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కొత్త రూపు సంతరించుకున్నాయి. మున్సిపాలిటీ, మండలంలో సిమెంటు రోడ్లు నాగరికతకు సాక్ష్యంగా నిలిచాయి. అరాకొర వసతులతో వెలవెలబోతున్న ప్రభుత్వ పాఠశాలలు నాడు–నేడు కార్యక్రమంతో కార్పొరేట్ విద్యాలయాలను వెక్కిరించేలా కొత్త హంగు మార్చుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయాల భవనాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్‌లు పల్లె ప్రజలకు కొత్త బంధువుల్లా దగ్గరయ్యాయి. ఈ ఐదేళ్లలో మైదుకూరు మండలంలో అభివృద్ధి మూల మూలనా దర్శనమిస్తుంది. రాయలసీమలో కూడలిగా ఉన్న మైదుకూరు పట్టణంతో పాటు, మండలంలో గ్రామ గ్రామానా అభివృద్ధి, సంక్షేమం భళీరా అనేలా కనిపిస్తోంది.

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

మన బడి నాడు–నేడు కార్యక్రమం కింద మున్సిపాలిటీ, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు, మహర్దశ పట్టుకుంది. అరకొర వసతులతో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ పాఠశాలలు నాడు–నేడు కార్యక్రమంతో సర్వాంగ సుందరంగా మారి కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా మారాయి. మున్సిపాలిటీ, మండలంలో మొదటి దశలో 22, రెండో దశలో 47 పాఠశాలలకు ప్రభుత్వం రూ.16.11 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి మౌలిక వసతులను కల్పించారు. జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద పేరుతో పిల్లలకు విద్యా సామాగ్రి, పౌష్టికాహారం అందించడంతో మండలంలో పరీక్షా ఫలితాలు మెరుగుపడ్డాయి.



మున్సిపాలిటీ నూతన పరిపాలన భవనం

రైతు నేస్తాలు ఆర్‌బీకేలు



శివపురంలోని రైతు భరోసా కేంద్రం

రైతులకు దుక్కి దున్నడం దగ్గర నుంచి, నారు పోసి, పంట సాగు చేసి, పంట కోసేంత వరకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించేందుకు, సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆర్‌బీకేలను ఏర్పాటు చేశారు. మైదుకూరు మండలంలోని 13 పంచాయతీలకు 11 ఆర్‌బీకేలను ఏర్పాటు చేయడంతో రైతులు పంటల సాగు విషయంలో నిశ్చింతగా ఉన్నారు.

పశువుల సంత విస్తరణ

మైదుకూరులో రాయలసీమలోనే అతి పెద్ద పశువుల సంత జరుగుతుంది. స్థానిక నంద్యాల రోడ్డులోని మార్కెట్ యార్డు తక్కువ స్థలంతో సౌకర్య లేమితో ఉండేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో బద్వేలు రోడ్డులోని గగ్గి తిప్ప వద్ద ఐదు ఎకరాల్లో నూతన పశువుల సంతను ఏర్పాటు చేశారు. రూ.1.20 కోట్లతో అభివృద్ధి చేశారు. కొత్త పశువుల సంత రైతులకు పశువుల క్రయ విక్రయాలకు అనువుగా ఉండటంతో ఆదాయం పెరిగింది.

సుందరంగా మున్సిపాలిటీ

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మైదుకూరు మున్సిపాలిటీ రూపురేఖలు సుందరంగా మారాయి. మైదుకూరులో రూ.6.70కోట్లతో సీసీ రోడ్లు, రూ.19.10 కోట్లతో బీటీ రోడ్లు నిర్మించి గతుకుల రోడ్లకు తిలోదకాలు ఇచ్చారు. పట్టణంలోని కేసీ కాలువ, ఎర్ర చెరువు సుందరీకరణ పనులు రూ.2.30 కోట్లతో చేపట్టగా పనులు పూర్తి కావస్తున్నాయి. సీసీ డ్రైన్స్‌ను రూ.15.70 కోట్లతో ప్రారంభించగా పనులు పురోగతిలో ఉన్నాయి.

గణనీయమైన అభివృద్ధి

మైదుకూరులో గత ప్రభుత్వంలో భూమి పూజకే పరిమితమైన మున్సిపల్ నూతన కార్యాలయ భవనం రూ.1.50 కోట్లతో నూతనంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిర్మించి ప్రారంభించింది. పట్టణంలోని 50 పడకల ఆస్పత్రిని వంద పడకల ఏరియా ఆస్పత్రిగా మారుస్తూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.33 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఆస్పత్రి నిర్మాణానికి స్థల సేకరణ జరుగుతుంది. దివంగత నేత వైఎస్సార్ హయాంలో మైదుకూరులో ఏర్పాటైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సొంత భవనాల నిర్మాణానికి రూ.11 కోట్లు మంజూరయ్యాయి. పాఠశాల నూతన భవనాలకు రూ.144 కోట్లు మంజూరు చేసింది. భవనాలు నిర్మాణం పూర్తి కావస్తున్నాయి. మున్సిపాలిటీలోని ఇల్లు లేని నిరుపేదలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం స్థానిక ముక్కొండ వద్ద ఇంటి స్థలంతోపాటు 2,500 పక్కా ఇళ్లను మంజూరు చేసింది. ఈ ఇళ్ల నిర్మాణం పూర్తయితే అక్కడ ఒక ఊరు ఏర్పడుతుంది.

సచివాలయాలతో చెంతనే పాలన

మైదుకూరు పట్టణంలో 11, మండలంలో 11 వార్డు, గ్రామ సచివాలయాలను రూ.4.40 కోట్లతో నిర్మించి పరిపాలనను ప్రజల చెంతకే తెచ్చారు. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు, భూ సమస్యలతో పాటు ఇతర సమస్యలను సచివాలయాల్లో పరిష్కరించుకునేలా ప్రభుత్వం అన్ని శాఖలకు సంబంధించిన అధికారులను నియమించింది. మండల కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ పనులన్నీ సచివాలయాల్లో జరుగుతుండటంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



అన్నలూరులోని గ్రామ సచివాలయ భవనం




సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాలు



నాడు-నేడు పనులతో సర్వాంగ సుందరంగా మారిన మైదుకూరు జెడ్పీ హైస్కూల్



నాడు - నేడు పనులతో రూపురేఖలు మారిన ముదిరెడ్డి పల్లె ప్రాథమిక పాఠశాల



మైదుకూరులోని గగ్గి తిప్ప వద్ద ఏర్పాటు చేసిన కొత్త పశువుల సంత



హాయిగా ప్రయాణించగలిగే గ్రామీణ ప్రాంత బీటీ రోడ్డు

ప్రజలకు మెరుగైన వైద్యం



సుంకులుగారిపల్లెలో నిర్మించిన విలేజ్ క్లినిక్

ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మైదుకూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని నాబార్డు నిధులు రూ.3.15 కోట్ల నిధులతో ఆధునీకరించారు. అదనపు భవనాలను రోగులకు అందుబాటులోకి తెచ్చారు. సీహెచ్‌సీ దూరంగా ఉన్న వారి కోసం మున్సిపాలిటీలో ఒక్కొక్కటి రూ.80 లక్షలతో రెండు అర్బన్ హెల్త్ సెంటర్లను నిర్మించారు. గ్రామీణ ప్రాంతాల్లో పీహెచ్‌సీలను నాడు–నేడు పథకం ద్వారా ఆధునీకరించారు. రెండు పంచాయతీలకు ఒకటి చొప్పున ఒక్కొక్కటి రూ.18 లక్షలతో వైఎస్సార్ విలేజ్ క్లినిక్ (వెల్నెస్ సెంటర్లు)లను నిర్మించారు.

మేలు చేసిన సీఎం జగన్‌ను ఆశీర్వదించండి

చాపాడు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోరారు. మండలంలోని గుంతచీపాడు, కుచ్చుపాప గ్రామాలలో శనివారం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌తో కలసి ఇంటింటికి తిరిగి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

15 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ చేరిక

మండలంలోని కుచ్చుపాప గ్రామంలో శనివారం సాయంత్రం ఎంపీపీ లక్షుమయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి కార్యకర్తలతో కలసి ప్రచారం చేసి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా టీడీపీ వర్గీయులైన మాజీ సర్పంచ్ బిజ్జి సుబ్బయ్య, బడుగు లక్షుమయ్య, నారాయణ, భద్రయ్య, ప్రతాప్, హేమంత్, అంజి, బొజ్జయ్య, నరేంద్ర, హరిలతో పాటు 15 కుటుంబాలకు చెందిన వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శాంతరాజు, మాజీ జెడ్పీటీసీ బాలనరసింహారెడ్డి, పీపీ రమణారెడ్డి, ఎంపీటీసీ సుబ్బరామిరెడ్డి, సర్పంచ్ ఓబులేసు, మాజీ ఎంపీటీసీ మహేష్‌యాదవ్, జయరామిరెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, సీపీ సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దస్తగిరి, మాజీ జెడ్పీటీసీ గంగులయ్య, వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి, పల్లవోలు రమణయ్య, ప్రసాద్, నక్కలదిన్నె మహేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, రామసుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, లక్ష్మీరెడ్డి, బండి పుల్లయ్య, జేష్టాది రవికుమార్, భైరవుడు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్త

ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త అన్నారు. చాపాడు, ప్రొద్దుటూరు, మైదుకూరులో ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలలో శనివారం విద్యార్థులతో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నాయకులు సమావేశమయ్యారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని విద్యార్థులను కోరారు. అనంతరం విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు రాయుడు, రుద్ర, శివ, కార్తీక్, ధీరజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు లక్ష్మీపేటలో ఎన్నికల ప్రచారం

మండల పరిధిలోని లక్ష్మీపేట పంచాయతీలో ఆదివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ లక్షుమయ్య తెలిపారు. సాయంత్రం 4గంటల నుంచి ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి చేపట్టనున్న ఎన్నికల ప్రచారానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఎంపీపీ కోరారు.

ముమ్మర ప్రచారం

మైదుకూరు : మైదుకూరు పట్టణంలోని ఐదో వార్డులో శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన కరపత్రాలను పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని వివరించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి జమాల్ బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కేపీ లింగన్న, కోఆప్షన్ సభ్యుడు ట్రాక్టర్ గౌస్, భరత్ కుమార్‌రెడ్డి, కూశెట్టి రాయుడు, వీరభద్రుడు, గౌస్, భూమిరెడ్డి సుబ్బరాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, పాపయ్య, పాలూరు భారతి, ఖలీల్, షబ్బీర్, రమణమూర్తి, మామిళ్లపల్లె దస్తగిరి, పిల్లి నాగయ్య, గోవిందు రవి, చంద్ర ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

స్థల పరిశీలన

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 30వ తేదీన మైదుకూరుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభ కోసం శనివారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి స్థలాన్ని పరిశీలించారు. పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్డులో మదీనా మసీదు నాలుగో వీధి వద్ద నెల్లూరు – బళ్లారి రహదారిపై బహిరంగ సభను నిర్వహించనున్నారు.

వైఎస్సార్‌సీపీలోకి మాజీ డీలర్

మైదుకూరులో శనివారం టీడీపీ నుంచి మాజీ డీలర్ చొక్కం సంజీవరాయుడు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సంజీవరాయుడు, ఆయన బంధువులు భూమిరెడ్డి నాగేంద్ర, రాముడు తదితరులకు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పార్టీ కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కేపీ లింగన్న, భరత్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, వనిపెంట ఎంపీటీసీ ఇర్షాద్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు దండు సుబ్బయ్య, షౌకత్, అక్బర్, ఖాదర్, అష్వాక్, విశ్వనాథ్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.



చాపాడు: గుంతచీపాడులో ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని సన్మానిస్తున్న స్థానికులు

పేదల పక్షపాతి సీఎం జగనన్న



ఖాజీపేట: ప్రచారం చేస్తున్న శెట్టిపల్లె అశోక్‌రెడ్డి

ఖాజీపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తనయుడు శెట్టిపల్లి అశోక్‌రెడ్డి కొనియాడారు. కొత్తపేట పంచాయితీలో ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. రైతులకు పంట బీమా పరిహారం అన్ని విధాలుగా రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకుందన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ సిద్దిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ కడప జోనల్ అధ్యక్షుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, కేసీకెనాల్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, ముత్తులూరుపాడు నాయకుడు దవనం గంగాధర్, మండల కోఆప్షన్ సభ్యుడు మున్వర్,ఆంజనేయకొట్టాలు సర్పంచ్ పెద్దిరెడ్డి , చెన్నముక్కపల్లె సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ గురురెడ్డి,తోపాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నను ఆదరించండి

బ్రహ్మంగారిమఠం : అర్హులకు సంక్షేమం అందాలంటే మళ్లీ జగనన్నను ఆదరించాలని ఎస్.అశోక్‌రెడ్డి ఓటర్ల కోరారు. శనివారం సోమిరెడ్డిపల్లె పంచాయతీలోని మద్దిరెడ్డిపల్లె, యాదవనగర్, సోమిరెడ్డిపల్లె, కొండువారిపల్లె గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు రత్నకుమార్‌యాదవ్, జెడ్పీటీసీ ఎం రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు సుబ్బారెడ్డితో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పంచాయతీ ఉపసర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీ యల్లటూరి ఈశ్వర్‌రెడ్డి, పంచాయతీ నాయకులు యల్లటూరి శివారెడ్డి, మల్లారెడ్డి, శివారెడ్డి, రమణారెడ్డి, సిద్దారెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, రమణారెడ్డి, జోగయ్య. నాగార్జుననాయుడు, ఈశ్వర్‌రెడ్డి, మణ్యం శంకర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, సద్దాం, వెంకటేశ్ పాల్గొన్నారు.

ప్రలోభాలకు పాల్పడడం సిగ్గుచేటు

తెలుగుదేశం పార్టీ నాయకులు వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులను ప్రలోభాలకు గురిచేసి పార్టీలో చేర్చుకోవడం సిగ్గుచేటని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తనయుడు ఎస్.అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సోమిరెడ్డిపల్లె పంచాయతీలోని మద్దిరెడ్డిపల్లె ఎస్సీకాలనీకి చెందిన చేరియన్ ప్రకాశం అనుచరులు శుక్రవారం టీడీపీలో చేరి ఈరోజు తిరిగి వైఎస్సార్‌లో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులను టీడీపీ నాయకులు ప్రలోభాలకు గురిచేసి పార్టీలోకి చేర్చుకుంటున్నారని మండిపడ్డారు. జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రత్నకుమార్‌యాదవ్, రమణారెడ్డి, సిద్దారెడ్డి, సుబ్బారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, శివారెడ్డి, మల్లి, పెద్దబ్బి పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లు పరిశీలన

అట్లూరు : మండల పరిధిలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను శనివారం జోన్ ఎన్నికల పరిశీలకులు భానుదాస్‌పల్వీ పరిశీలించారు. మండలంలోని అట్లూరు, కామసముద్రం, వెంకటాపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆయన అందుకు సంబంధించిన వివరాలను నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆకుల వెంకటరమణను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌తో పాటు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పోలీస్ నోడల్ ఆఫీసర్, డీఎస్పీ రవికుమార్, రూరల్ సీఐ విక్రమసింహ, తహసీల్దారు వేణుగోపాల్, డిప్యూటీ తహసీల్దారు రవిశంకర్, ఆర్ఐ కరిముల్లా, ఎస్ఐ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు అధికారికి వీడ్కోలు

మైదుకూరు : మైదుకూరులోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సీనియర్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ చిత్తూరు జిల్లాకు బదిలీ అయిన డి. ఉత్తర శనివారం కోర్టులో ఘనంగా వీడ్కోలు పలికారు. ఆమె పదోన్నతిపై చిత్తూరు 6వ అదనపు జిల్లా జడ్జి కోర్టుకు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఖాజామొయినుద్దీన్, మైదుకూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జి.బాలవెంకటయ్య, జాయింట్ సెక్రటరీ సోమేసుల యశ్వంత్ రాయల్, మహిళా సెక్రెటరీ సుచరిత, ప్యానెల్ అడ్వకేట్స్ ఎస్.శివరామకృష్ణ, నానుబాల శ్రీనివాసులు తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు.

విద్యార్థికి అభినందనలు

కలసపాడు : ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 594 మార్కులు సాధించిన పత్తిసాయి శ్రీనిజకు శనివారం ఎస్టీయూ నాయకులు అభినందించారు. శ్రీనిజ అత్యుత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి కొనియాడారు. భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్.వి.సత్యనారాయణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు, ఎస్టీయూ జిల్లా కమిటీ కన్వీనర్లు ఎన్.శివారెడ్డి, కె.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జగనన్న



బి.కోడూరు: తుమ్మలపల్లెలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ



పోరుమామిళ్ల: సుంకేసులపల్లెలో ప్రచారం చేస్తున్న గోవిందరెడ్డి, నాయకులు

బి.కోడూరు: హామీలన్నీ అమలు చేసి ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచారని ఎమ్మెల్యే డాక్టర్ సుధ కొనియాడారు. శనివారం మండలంలోని తుమ్మలపల్లె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరిగి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగించేలా ఎన్నికల మేనిఫెస్టోను తయారు చేశారని, ఈ మేనిఫెస్టో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేసి అభివృద్ధికి తోడ్పాటు అందించామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ రామసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి, మాజీ సర్పంచ్ శేషారెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు వరకుమార్, నాయకులు నాగిరెడ్డి, రామసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, ప్రహల్లాదరెడ్డి, బద్వేలు కోఆప్షన్ సభ్యురాలు ముంతాజ్, సుధాకర్, వెంకటసుబ్బారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలి

వైఎస్సార్‌సీపీ ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని గుంతపల్లె, బి.కోడూరు గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ సుధతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. జెడ్పీటీసీ దావీదు, ఎంపీటీసీ రామకోటి, మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ యూత్ నాయకుడు రాజశేఖర్ పాల్గొన్నారు.

మరింత లబ్ధి చేకూర్చేలా మ్యానిఫెస్టో

పోరుమామిళ్ల: నవరత్నాల కన్నా మరింత లబ్ధి చేకూర్చేలా జగనన్న మ్యానిఫెస్టో రూపొందించారని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి కొనియాడారు. శనివారం సాయంత్రం సుంకేసులపల్లె, ఈదుళ్లపల్లెలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ జగనన్న పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి వివరించారు. అన్ని వర్గాలకు మేలు చేసిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. పీఆర్ ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సీఎం బాషా, రాజశేఖర్, జేసీఎస్ కన్వీనర్ రమణారెడ్డి, సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి, డాక్టర్ మార్కారెడ్డి, ఎంపీటీసీలు వెంకటేశ్వర్లు, ఇస్సాక్, శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ నరసింహులు, సాయి నారాయణరెడ్డి, గిరి ప్రణీత్‌రెడ్డి, మాజీ సర్పంచులు డాక్టర్ మాబు, లక్కినేని ఓబయ్య, రవిచంద్రారెడ్డి, నారాయణరెడ్డి, ఆంజనేయులు, రంగనాయకులు, జయరామిరెడ్డి, శివయ్య, దస్తగిరి, రామలక్ష్మిరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు పాల్గొన్నారు.

ప్రభుత్వం చేసిన మేలును ప్రజల్లోకి తీసుకెళ్లండి

బద్వేలు అర్బన్: త్వరలో జరగనున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో తిరిగి వైఎస్సార్‌సీపీ జెండా ఎగుర వేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, జేసీఎస్ కన్వీనర్ల రాష్ట్ర కో ఆర్డినేటర్ చల్లా మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బయనపల్లె సమీపంలోని బొజ్జిరెడ్డి ఫంక్షన్ హాలులో బద్వేలు మున్సిపాలిటీ, బద్వేలు రూరల్, గోపవరం, అట్లూరు మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులతో జగన్ కోసం సిద్ధం కార్యక్రమంపై సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, మున్సిపాలిటీ, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వానికి అండగా నిలుద్దాం

ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో నూర్‌బాషా (దూదేకుల)లకు అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి నూర్‌బాషాలంతా అండగా నిలవాలని నూర్‌బాషా కార్పొరేషన్ చైర్మన్ ఓ.రసూల్ పిలుపునిచ్చారు. జగనన్నకు తోడుగా మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని నూర్‌బాషాలను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూర్‌బాషాలను అవమానించే దారుణమైన పదాలను తొలగించాలని 20 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా ఏ ఒక్కరు పట్టించుకోలేదని, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని అడిగిన వెంటనే జీఓ తెచ్చి కించపరిచే విధంగా మాట్లాడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇచ్చారని అన్నారు. నూర్‌బాషా సంఘం రాష్ట్ర కార్యదర్శి, 14వ వార్డు ఇన్‌చార్జి సరిటాలమౌలాలి, స్థానిక నాయకులు సుబాన్‌బాష, దస్తగిరి, రహీమ్, అబుబకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సింగసాని గురుమోహన్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులోని చిన్నఅగ్రహారం, పెద్దఅగ్రహారం గ్రామాల్లో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కేశవరెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు ఆవులశ్రీను, సింగసానిశివయ్య, తుమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, శ్రీనివాస్‌యాదవ్, అంజి, ఆడిటర్ శివ, ఉప సర్పంచ్ కుప్పాలరమణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టండి

కలసపాడు: క్షేమం, అభివృద్ధికి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, సుదర్శన్, నారాయణయాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పెండ్లిమర్రి, చెన్నారెడ్డిపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించారని, గ్రామాల్లోనే సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను నిర్మించి నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఎ.వి.భాస్కర్‌రెడ్డి, థామస్, సింగరయ్య, శేషారెడ్డి, సురేష్, అంకిరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

కలసపాడు : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండలంలోని నల్లగొండుపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జనవిజ్ఞానవేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.ఖాసీంవల్లి కోరారు. శనివారం నల్లగొండుపల్లెలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు చెబుతామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.